

సెల్ఫీ ఫోజులతో సమస్యలు తీరవు

టీడీపీ నేతల సెల్ఫీ ఫోజులతో సమస్యలు తీరవని కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు.

- 8లో..



పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలి

పెండింగ్ కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని పోలీసు అధికారులను గుంటూరు రేంజి ఐజీ పాల్‌రాజు ఆదేశించారు.

- 8లో..

గరిష్టం/కనిష్టం
33 /25

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్‌రీల్

ఎల్‌ఐసీ ఏజెంట్ల మహాసభలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న పీఎల్ నరసింహారావు

ఒంగోలు: ఎల్‌ఐసీ ఏజెంట్ల అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఎల్‌ఐసీ ఏజెంట్ల సౌత్‌సెంట్రల్ జోన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన నెల్లూరు డివిజన్ ఎల్‌ఐసీ ఏజెంట్ల ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21, 22, 23 తేదీల్లో విశాఖపట్నంలో ఎల్‌ఐసీ ఏజెంట్ల ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా 6వ అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో అతి పెద్ద బీమా సంస్థ అయిన ఎల్‌ఐసీని కార్పొరేట్ వ్యాపారులకు ధారాదత్తం చేసేందుకు మోదీ ప్రభుత్వం శతవిధాలా యత్నిస్తోందన్నారు. ఈ ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఎల్‌ఐసీ ఏజెంట్ల ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సమరశీల పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బెజవాడ శివయ్య, కె.నరశింహారావు, నాయకులు బాలచంద్రం, ధనుంజయ, రామకోటిరెడ్డి, వెంకట్రావు, హనుమంతరావు, సుబ్బారావు, బసవయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక స్పందన నేడు

ఒంగోలు అర్బన్: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 3వ తేదీ ప్రత్యేక స్పందన నిర్వహిస్తున్నట్లు డీఆర్‌ఓ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం భవనంలోని స్పందన సమావేశ మందిరంలో సాయంత్రం 3 గంటల నుంచి ప్రత్యేక స్పందన నిర్వహిస్తామని ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మీర్జాపేటలో 7న రెండు రాష్ట్రాల ఎడ్ల పోటీలు

తర్లుపాడు: మండలంలోని మీర్జాపేటలోని పట్టాభి సీతారాముల స్వామి 97వ కళ్యాణ మహోత్సవం ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 5న కళ్యాణం, అశ్వ వాహనం, 6న హనుమంత వాహనం, 7న స్వామివారికి మంగళహారతి, తీర్థప్రసాదం, తెలుగు రాష్ట్రాల పాలపండ్ల సైజు పశుప్రదర్శన, 8న పూజ కార్యక్రమాలు, మొదటి సైజు ఎడ్ల పందేలు, 9న పూజ కార్యక్రమాలు, రథోత్సవం, 10న వసంతోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతిరోజు అన్నదానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ కాశయ్య, ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఎడ్ల పోటీల్లో పాల్గొనే వారు సానికొమ్ము వెంకట సుబ్బారెడ్డి 7893796759, సీతారామాంజనేయ శర్మ 7989384180లను సంప్రదించాలని కోరారు.

7 నుంచి ఇన్విటేషన్ కార్క్ బాల్ క్రికెట్ పోటీలు

నాగులుప్పలపాడు: మద్దిరాలపాడు క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో పాలడుగు వెంకట్రావు మెమోరియల్ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి మద్దిరాలపాడు గ్రామంలో జిల్లా స్థాయి ఇన్విటేషన్ కార్క్ బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పాలడుగు రాజీవ్, సందీప్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు మొదటి, ద్వితీయ బహుమతులుగా రూ.60 వేలు, రూ.40 వేలు నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీలు పంపవలసిన వారు 95734 24360 నంబరును సంప్రదించాలని తెలిపారు.

అక్రెడిటేషన్ కోసం 15లోపు దరఖాస్తు చేసుకోవాలి

● కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: పాత్రికేయుల అక్రెడిటేషన్ 2023-24 సంవత్సరాలకు సంబంధించి జిల్లాలోని పాత్రికేయులు ఈ నెల 15వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, ఫ్రీలాన్స్, వెటరన్, న్యూస్ ఏజెన్సీ జర్నలిస్టులంతా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సమాచార శాఖ ఆన్‌లైన్ వెబ్‌సైట్ http://www.ipr.ap.gov.in సైట్‌లో వివరాలను అప్‌లోడ్ చేసుకుని ప్రింట్ డాక్యుమెంట్ కాపీలు, దరఖాస్తు, ఆధార్ కార్డు నకళ్లను సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. పాత్రికేయులు ఈ అవకాశాన్ని నిర్దేశిత వ్యవధిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం పౌరసరఫరాల అధికారి 9121215353 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అపర సంజీవని లాంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోంది. నిరుపేదలకు లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించే ఆరోగ్యశ్రీ, ఆపన్నులకు సకాలంలో వైద్యాన్ని అందించే 108, 104, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలతో పాటు, వినూత్నంగా ఫ్యామిలీ డాక్టర్‌తో వైద్యాన్ని ప్రజల చెంతకు చేరుస్తోంది. జిల్లా వైద్యశాలలు, ఏరియా ఆస్పత్రులు, సీహెచ్‌సీలు, యూహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, హెల్త్ క్లినిక్‌లతో జిల్లా కేంద్రం నుంచి మారుమూల గ్రామాల్లోని ప్రజలకు కూడా మెరుగైన వైద్యం అందిస్తోంది.

ప్రజారోగ్యానికి సంజీవని

- ప్రజారోగ్య రక్షణకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- పలు కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువగా వైద్య సేవలు
- విలేజ్ హెల్త్ క్లినిక్‌లతోపాటు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం
- ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు లక్షల విలువైన ఆపరేషన్లు



మార్కాపురంలోని అర్బన్ హెల్త్ సెంటర్

గజ్జెలగుంట్ల పీహెచ్‌సీ



108 వాహనం



104 వాహనం

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనం

జిల్లాలో హెల్త్ క్లినిక్‌లు 492	పీహెచ్‌సీలు: 64	యూహెచ్‌సీలు: 18	సీహెచ్‌సీలు: 8
	ఏరియా ఆస్పత్రులు: 2	108 వాహనాలు 40	104 వాహనాలు 48
	తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు: 48		

ఒంగోలు అర్బన్: సకాలంలో మెరుగైన వైద్యం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తూ ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పలు పథకాలు, వినూత్న కార్యక్రమాల ద్వారా వైద్య సేవలను మరింత విస్తృత పరిచి ప్రజల చెంతకు చేరుస్తున్నారు. దానిలో భాగంగా ఉన్న అత్యవసర వైద్య వాహనాలతో పాటు ఆధునిక పరిజ్ఞానంతో అత్యవసర వైద్య సేవలు అందించేలా కొత్తగా వేలాదిగా 108, 104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌వంటి వాహనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆరోగ్యశ్రీలో వందలాదిగా కొత్త వ్యాధులు, శస్త్ర చికిత్సలు చేర్చారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి ఉండేలా వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా వైద్య సేవలను ప్రజల వద్దకే తీసుకెళ్తున్నారు. ఫీవర్ సర్వేలు వంటివి చేస్తూ ప్రజారోగ్యం పట్ల నిరంతర పర్యవేక్షణతో చర్యలు చేపట్టారు. ఆస్పత్రుల్లో వైద్యులు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది కొరత లేకుండా అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ నిర్దేశాల మేరకు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ లక్ష్యం మేరకు వైద్య సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నారు.

జిల్లాలో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు 492 మంజూరు కాగా వాటిలో 221 క్లినిక్‌లు నిర్మించారు. అంతేకాకుండా జిల్లాలో 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 18 అర్బన్ హెల్త్ సెంటర్లు, 8 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 2 ఏరియా ఆస్పత్రులు, జిల్లా కేంద్రంలో ఒక మాతా శిశు వైద్యశాల, ఒక జిల్లా ఆస్పత్రి, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్) ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందడంతో పాటు ఔషధాలు అందజేస్తున్నారు.

➤ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో వైద్యుల బృందం మొబైల్ వాహనం ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నారు. అందుకోసం ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించి ఒక డాక్టర్ పీహెచ్‌సీలో, మరో డాక్టర్ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుని పక్కాగా అమలు చేస్తున్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఫ్యామిలీ డాక్టర్ బృందంలో ఒక డాక్టర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏపీహెచ్‌ఏ, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్ ఉంటారు.

జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఇప్పటికి 995 గ్రామాల్లో సుమారు 4.5 లక్షల మందికి పైగా రోగులకు నేరుగా వారి వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించారు.

➤ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గతంలో సుమారు 1500 వ్యాధులు ఉంటే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వాటిని 3255 వ్యాధులు, శస్త్ర చికిత్సలకు పెంచి పేదలకు లక్షల విలువైన వైద్య సేవలను ఉచితంగా అందిస్తోంది. దీని ద్వారా ఎన్నో కుటుంబాల్లో ప్రాణాలపై ఆశలు వదులుకున్న వారికి తిరిగి పునర్జన్మనిచ్చింది. 2022-23 సంవత్సరంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో 42 వేల మందికి పైగా రోగులకు రూ.85 కోట్లు వెచ్చించి మెరుగైన వైద్యం అందించారు.

➤ ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినా, గ్రామ స్థాయిలో ఎప్పుడు వైద్య పరంగా అత్యవసరమైనా 108 వాహనం అందుబాటులో ఉంటోంది. అది కూడా అత్యవసర వైద్య సదుపాయాలు ఉన్న వాహనాలను వైఎస్ జగన్ అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో 104 వాహనాలతో వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో పురుడు పోసుకున్న తల్లీ బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చేలా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. జిల్లాలో 108 వాహనాలు 40, 104 వాహనాలు 48, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు 18 ఉన్నాయి.

ప్రభుత్వ ఆశయాల మేరకు ప్రజలకు వైద్య సేవలు



రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో పక్కా చర్యలు చేపట్టాం. నిరంతరం వైద్య శాఖతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తున్నాం.

– దినేష్ కుమార్, కలెక్టర్

ఫ్యామిలీ ఫిజీషియన్ పక్కాగా అమలు చేస్తున్నాం



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రజల ముంగిటకే చేర్చాలని చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని జిల్లాలో పక్కాగా అమలు చేస్తున్నాం. నిరంతరం పర్యవేక్షిస్తూ ఫ్యామిలీ ఫిజీషియన్ బృందాలకు దిశా నిర్దేశం చేస్తున్నాం. అంతే కాకుండా పీహెచ్‌సీ, యూహెచ్‌సీల్లో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– రాజ్యలక్ష్మి, డీఎంహెచ్‌ఓ

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనంలో సురక్షితంగా ఇళ్లకు..



ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పు చేయడమే కాకుండా తల్లి బిడ్డలిద్దరినీ సురక్షితంగా తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో ఇంటికి చేర్చడం సంతోషంగా ఉంది. ఉచితంగా సేవలందిస్తూ అండగా ఉన్నారు. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనంలో ఆస్పత్రి నుంచి నేరుగా ఇంటి వద్దకు చేరుస్తున్నారు. దీంతో అప్పుడే కాన్పు అయిన మహిళలకు రవాణా ఇబ్బంది లేకుండా ఎంతో సురక్షితంగా ఇళ్లకు చేరుతున్నారు. – డి.లావణ్య, కే ఉప్పలపాడు

ఇంటి వద్దకే వచ్చి వైద్యం చేస్తున్నారు



ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా డాక్టర్లే ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితులు ఆప్యాయంగా కనుక్కోవడమే కాకుండా మెరుగైన వైద్యం చేస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ ఆస్పత్రులకు వెళ్లలేని నాలాంటి ఎంతోమందికి ఈ కార్యక్రమం ఊపిరి అందిస్తోంది.

– మోహన్‌రావు, లంగ్ క్యాన్సర్ బాధితుడు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- మంత్రి ఆదిమూలపు సురేష్
- రూ.1290 కోట్లతో వెలిగొండ ప్రాజెక్టు ఇంటెక్ వెల్ పనులు
- సందర్శించిన మంత్రి సురేష్, ఎమ్మెల్యే కేపీ



పనులను పరిశీలిస్తున్న మంత్రి సురేష్, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం: పశ్చిమ ప్రకాశంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్కాపురం మండలం గొట్టిపడియ వద్ద వాటర్ గ్రిడ్ (వెలిగొండ ఇంటెక్ వెల్) ద్వారా నీరు అందించే ప్రాజెక్టును మంజూరు చేశారని మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, అధికారులతో గ్రిడ్‌ను పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ మొత్తం రూ.1290 కోట్లతో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు వలన మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల పరిధిలోని 1067 హ్యాబిటేషన్లకు తాగునీరు వస్తోందన్నారు. మొత్తం 4 వేల కిలో మీటర్ల పైపులైన్‌లు, 81 పంపుహౌస్‌లు, 77 సంపులు, 15 ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, 22 గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు నిర్మిస్తారన్నారు. ఈ ఇంటెక్ వెల్ నిర్మాణం కోసం ఇప్పటికే రూ.47 కోట్లు మంజూరు కాగా మరో రూ.28 కోట్లు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నీటి ద్వారా ఈ ప్రాంతంలో శాశ్వతంగా నీటి సమస్య తీరి కృష్ణా జలాలు వస్తున్నాయన్నారు. గ్రామాల్లో పైపులైన్‌లు వేసి ఇంటింటికీ తాగునీటిని అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ మర్దన్‌అలీ, కనిగిరి, యర్రగొండపాలెం డీఈలు ప్రతాప్, రామకృష్ణ, ఏఈలు, కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

ఉపాధి పనిదినాలు పెరగాలి

- గృహ నిర్మాణాలు వేగంగా జరగాలి
- రెవెన్యూ సేవలు ప్రజలకు మెరుగ్గా అందాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్



వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

ఒంగోలు అర్బన్: జిల్లాలో ఉపాధి హామీ పథకంలో పనిదినాలు పెంచడంతో పాటు కూలి రేట్లు పెరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. దీనిలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి పథకంలో రోజుకు రూ.272 కూలి దక్కేలా, చెల్లింపులు కూడా సకాలంలో జరిగేలా చూడాలన్నారు. వేసవి సీజన్‌ను ఉపాధి పనులకు ముమ్మరంగా చేపట్టేందుకు వినియోగించుకోవాలని ఆదేశించారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగంగా జరిగేలా కృషి చేయాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు మాత్రమే కాకుండా మండల స్థాయి అధికారులు నిర్మాణాలను పర్యవేక్షించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు మే 15వ తేదీకి చేరుకోవాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు కూడా ప్రాధాన్యంతో త్వరగా పూర్తి చేయాలన్నారు. సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేసేలా చూడాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పనులు చిత్తశుద్ధి నిర్వహించాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

రెవెన్యూ అంశాలపై మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ఉదయం 8 గంటలకే ప్రారంభించాలన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సకాలంలో పరిష్కరించాలన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని వారి పట్టాలు రద్దు చేయాలని ఆదేశించారు. శ్మశానాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సాదాబైనామా, మ్యుటేషన్ సవరణలు, ఇతర సేవల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. దీనిలో డీపీఓ నారాయణరెడ్డి, సచివాలయ సమన్వయ అధికారి ఉషారాణి, హౌసింగ్ పీడీ పేరయ్య, డీఈఓ రమేష్, పీఈఓ సామా సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ జేడీ బేబిరాణి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే టీజేఆర్

- నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి
- చీమకుర్తికి ఫోర్‌లైన్, ఉప్పుగుండూరుకు 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయండి
- సీఎంకు ఎమ్మెల్యే టీజేఆర్ వినతి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, పార్టీ నాయకులు

చీమకుర్తి: సంతనూతలపాడు నియోజకవర్గ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం తాడేపల్లిలోని సీఎం కార్యాలయంలో ఎమ్మెల్యే టీజేఆర్ కలిసి నిధుల కేటాయింపునకు సంబంధించిన వినతి పత్రాన్ని అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చీమకుర్తి పట్టణాభివృద్ధికి రూ.39 కోట్లు, సంతనూతలపాడు చెరువు అభివృద్ధికి రూ.3 కోట్లు, చీమకుర్తి మెయిన్‌రోడ్డుకు ఫోర్‌లైన్ ఏర్పాటు, ఉప్పుగుండూరులో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం, ఆర్‌అండ్‌బీ రోడ్ల మరమ్మతులకు కలిపి మొత్తం రూ.100 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ముఖ్యమంత్రికి ఇచ్చిన వినతిపత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. సీఎం స్పెషల్ సెక్రటరీ ధనుంజయరెడ్డికి సంతనూతలపాడు నియోజకవర్గానికి నిధుల కేటాయింపునకు సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎం ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దానితో పాటు గత ఏడాది నుంచి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న స్పందన, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం విజయవంతంపై కూడా సీఎంకు వివరించగా సంతోషం వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే టీజేఆర్ తెలిపారు. ఇళ్ల స్థలాలు, ల్యాండ్ అక్విజిషన్ సమస్యల పరిష్కారం కోసం విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యేతో పాటు సీఎంను కలిసిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు దుంపా చెంచిరెడ్డి, నలమలపు కృష్ణారెడ్డి, దుంపా యలమందారెడ్డి ఉన్నారు.

సీఎం జగన్‌ను కలిసిన బాలినేని

సాక్షిప్రతినిధి, ఒంగోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంగళవారం కలిశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. పార్టీకి సంబంధించిన అంశాలపై మాట్లాడారు.

సనోజ్..సలాం

● యూపీ ఇంజినీరింగ్ విద్యార్థి పాదయాత్ర

కొనకనమిట్ల: దేశంలో ప్రజల జీవన విధానం, స్థితిగతులు, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి రోవింగ్ సనోజ్ పాదయాత్ర చేస్తున్నాడు. పాదయాత్రలో భాగంగా తమిళనాడు వెళుతూ మంగళవారం కొనకనమిట్ల మండలం చినారికట్ల జంక్షన్ వద్ద కాసేపు ప్రజలతో ముచ్చటించాడు. యూపీలోని కృషినగర్ జిల్లా గరమ్‌పూర్‌బాత్ గ్రామానికి చెందిన 23 ఏళ్ల యువకుడు రోవింగ్ సనోజ్ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఈ క్రమంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో పాదయాత్ర చేసి అక్కడి స్థితిగతులు, సంస్కృతి సంప్రదాయాలపై పుస్తకం వెలువరించాలని నిర్ణయించుకున్నాడు. గతేడాది అక్టోబర్ 21న మొదలు పెట్టిన యాత్ర పది రాష్ట్రాల పరిధిలో సుమారు 4700 కిలోమీటర్లు ఇప్పటి వరకు పూర్తి చేశానని సనోజ్ చెప్పారు. 365 రోజులలో దేశవ్యాప్త యాత్ర పూర్తి చేసి పరిశీలించిన అంశాలను పుస్తకం రాయనున్నట్లు సనోజ్ తెలిపారు.



పాదయాత్ర చేస్తున్న సనోజ్

క్లుప్తంగా

అసువులుబాసిన మరో విద్యార్థి

● చికిత్స పొందుతూ మృతి


పి. మనోజ్‌కుమార్ (ఫైల్)

సింగరాయకొండ: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థి పి. మనోజ్‌కుమార్ (22) మరణించాడు. మండల పరిధిలో జాతీయరహదారి పై ఇండస్ట్రియల్ ఏరియా సమీపంలో ఏప్రిల్ 30న ఆదివారం రాత్రి మోటారు సైకిల్ పై వెళ్తున్న ప్రకాశం విద్యార్థులను గుర్తు తెలియని వాహనం ఢీ కొన్న ఘటనలో షేక్ ఆరిఫ్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన పి. మనోజ్‌కుమార్ ఒంగోలులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం మరో ఆస్పత్రికి తరలించే ప్రయత్నంలో మృతి చెందాడు.

మనోజ్‌కుమార్ స్వగ్రామం నెల్లూరు జిల్లా ఏఎస్‌పేట మండలం పందిపాడు గ్రామం. ఇతని తండ్రి మాలకొండయ్య వ్యవసాయ కూలీ. తల్లిదండ్రులు మాలకొండయ్య, దొరసానమ్మకు మనోజ్‌కుమార్ ఒక్కడే కొడుకు కాగా ఇద్దరు ఆడపిల్లలున్నారు. చేతికి వచ్చిన కొడుకు మృతి చెందటం పట్ల తల్లిదండ్రులు భోరున విలపించడంతో చూపరులను కలచి వేసింది. ఈ ఇద్దరు విద్యార్థులు కాలేజీలోని హాస్టల్‌లో కాకుండా బయట రూం తీసుకుని చదువుకుంటున్నారు. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం పట్ల కాలేజీలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఆటో ఢీకొని వైస్ చైర్మన్‌కు గాయాలు


చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు

గిద్దలూరు రూరల్: ఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ఘటనలో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం పట్టణంలోని కుమ్మరాం కట్టలో జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్.డి. రామక్రిష్ణారెడ్డి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కుమ్మరాం కట్ట వద్ద ఆటో ఢీకొట్టంతో తలకు, కాళ్ళకు, చేతులకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికులు గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

● డయాలసిస్ సేవలు అందిస్తున్నాం
● కనిగిరి కేంద్రంలో 128 మందికి డయాలసిస్
● ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్
● టీడీపీ నేతలపై ఫైర్


డయాలసిస్ పేషంట్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సెల్ఫీ ఫోజులతో సమస్యలు తీరవు

కనిగిరి రూరల్:

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తలెత్తిన సాంకేతిక లోపంతో మిషన్లు కాలిపోయి డయాలసిస్ కేంద్రంలో ఆగిన సేవలను.. కావాలనే దుర్బుద్ధితో టీడీపీ నేతలు రాజకీయం చేయడం తగదని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మంగళవార కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలోని డయాసిస్ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం విద్యుత్, వైద్య శాఖ అధికారులతో సమీక్షించారు. టీడీపీ నేతలు ప్రచార ఆర్భాటం కోసం వారి పచ్చ పత్రికల్లో విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా మండి పడ్డారు. టీడీపీ నేతల సెల్ఫీ ఫోజుల రాజకీయాలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.

కనిగిరి డయాలసిస్ కేంద్రం భవనంలోని కరెంట్ వైరింగ్ (సుమారు 12 ఏళ్ల నాటిది) పాతది కావడం, విద్యుత్ కేపాసిటీలో జరిగిన లోపం, వివిధ సాంకేతిక కారణాల వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి డయాలసిస్ కేంద్రంలోని హెచ్‌డీ మిషన్లు కాలిపోయిన మాట వాస్తవమన్నారు. సమస్యలను అధికారులు తమ దృష్టికి తెచ్చిన వెంటనే తక్షణం స్పందించి డయాలసిస్ బాధితులకు ఇబ్బందులు కలకుండా మార్కాపురం, కందుకూరు, ఒంగోలు ప్రాంతాలకు పంపించామని తెలిపారు. సమస్య తీవ్రతను సీఎంఓ స్థాయి అధికారులతో, కలెక్టర్, సీఎండీ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. ఒక్క రోజు మాత్రమే డయాలసిస్ బాధితులు ఇబ్బంది పడ్డారన్నారు. 5 రోజుల్లో పూర్తిగా డయాలసిస్ సేవలు కనిగిరి కేంద్రంలో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్, మిషన్లు

కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో 315 కేవీ కేపాసిటీ గల ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు. గతంలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఉండేదని దాన్ని తొలగించి నూతనంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల భవిష్యత్తులో విద్యుత్ లో ఓల్టేజీ సమస్యలు తలెత్తవన్నారు. దీనికి సుమారు రూ. 10 నుంచి రూ. 12 లక్షల వరకు వెచ్చించినట్లు చెప్పారు. అలాగే డయాసిస్ సెంటర్‌లో 14 నెగిటివ్ హెచ్‌డీ మిషన్లు, సుమారు రూ.7 లక్షలతో, 3 పాజిటివ్ ఫ్రీజిన్స్ మిషన్లు రూ.9లక్షలతో ఏర్పాటు చేశామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్దన్‌రెడ్డి, మాణిక్యరావు, ఏపీ ఎంసీ సభ్యులు డాక్టర్ పెరుగు మురళి కృష్ణా, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి, విద్యుత్ ఈఈ ఎం. నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ కలాం, డయాలసిస్ కేంద్రం మేనేజర్ బాబి, పార్టీ పట్టణ మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, దేవరాజ్, కౌన్సిలర్లు టి.సుజాత, వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్, దాసరి మురళి, రామనబోయిన శ్రీను, పెన్నా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కుట్రల రాజకీయ నేత చంద్రబాబు


ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత


చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

● ఎమ్మెల్సీ పోతుల సునీత ఆధ్వర్యంలో బాబు దిష్టిబొమ్మ దహనం

చీరాల: కుట్ర రాజకీయాలు, వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబునాయుడు పెట్టింది పేరని ఎమ్మెల్సీ, పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత విమర్శించారు. పచ్చ మీడియా ద్వారా ప్రజలకు అబద్ధాలను ప్రచారం చేస్తున్న చంద్రబాబు నిరసనగా మంగళవారం సాయంత్రం గడియార స్తంభం సెంటర్‌లో చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం చేసి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు ఎన్టీఆర్ గుర్తుకు రాలేదని, అధికారంలో లేకుంటే ఆయన నిత్యం ఎన్టీఆర్ తన ఆత్మలా వ్యవహరిస్తుంటారని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి అతి కిరాతకంగా, మానసిక క్షోభతో చంపారని విమర్శించారు. తన అవసరాల కోసం ఎటువంటి నీచమైన పనులకైనా బాబు పాల్పడతారన్నారు. ఎన్టీఆర్ తనయుడు హరికృష్ణకు మంత్రి పదవి ఇచ్చి ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే హరికృష్ణను తొలగించి 420 రాజకీయనాయకుడు అని ప్రజలు గుర్తించారన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు చంద్రబాబు నిర్వహించడం సిగ్గుచేటన్నారు. బాబుకు ఆ అర్హత లేదని, ఎన్టీఆర్ విగ్రహాన్ని బాబు తాకితే తప్పనిసరిగా శుద్ధి చేయాలన్నారు. తండ్రీ కొడుకులు ప్రజలను బలి చేస్తున్నారని విమర్శించారు. ఇతర రాజకీయ పార్టీలు బాబు రాజకీయాన్ని లోతుగా అధ్యయనం చేస్తే ఆయన నీడను కూడా చూడడానికి ఇష్టపడరన్నారు. పచ్చమీడియాను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలకు చంద్రబాబు పాల్పడుతున్నారన్నారు. ఈనాడు రామోజీరావు రాష్ట్రంలో విద్యా విధానం సక్రమంగా లేదని తన పత్రికలో రాయించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విద్యావిధానంతో సంతోషంగా ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం, అమ్మ ఒడి వంటి వాటితో బాబుకి ఎక్కడ నష్టం చేకూరుతుందోనని ఈనాడులో వ్యతిరేక కథనాలను రాయిస్తున్నారన్నారు. పక్క రాష్ట్రానికి చెందిన సినీనటుడు రజనీకాంత్ బాబుకు మద్దతు తెలపడం రజనీకాంత్ చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఆయన ఎన్టీఆర్ అభిమానినని చెప్పుకుంటూనే గతంలో ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన సమయంలో చంద్రబాబుకు మద్దతు తెలిపిన వ్యక్తి అన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్‌కళ్యాణ్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలని, 2024లో అన్ని వర్గాలు ఏకమై జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని ఆమె కోరారు. మాజీ ఎంపీటీసీ గోలి ఆనందరావు, మాజీ కౌన్సిలర్ మల్లెల బుల్లిబాబు, పోతుల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా సిబ్బందికి ఎస్పీ ప్రశంస



ప్రశంస పత్రం అందుకుంటున్న సీఐ కేవీ రాఘవేంద్ర, సీఐ మురళీకృష్ణ

ఒంగోలు: సమర్థవంతంగా విధులు నిర్వహించి నేరస్తులను అరెస్టు చేయడంతో పాటు శిక్ష పడేలా విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ మలికా గర్గ్ ప్రశంసించారు. మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి పలు కేసుల్లో శిక్షల శాతం పెంచేలా కృషి చేస్తున్నారంటూ అభినందించారు. హత్య, దొంగనోట్లు చలామణి, యువతిని మోసం చేసిన కేసుల్లో నిందితులను అరెస్టు చేయడం, కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకోవడంలో మార్చి, ఏప్రిల్ నెలల్లో కృషి చేసిన వారికి ప్రశంస పత్రాలు అందించారు. ముండ్లమూరు పోలీసుస్టేషన్ పరిధిలో హత్య కేసులో నిందితునికి యావజ్జీవ ఖైదు, రూ. 2వేల జరిమానా విధించడంలో కీలకపాత్ర పోషించిన పొదిలి సీఐ కేవీ రాఘవేంద్ర, కోర్టు లైజన్ ఐవీ శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుల్ వి.శ్రీనులతోపాటు చీమకుర్తి పీఎస్‌లో నమోదైన నాలుగు సంవత్సరాల బాలుని హత్య కేసులో నిందితురాలికి జీవిత కాలం జైలు శిక్ష, రూ. 5వేలు జరిమానా విధించినందుకుగాను ఆ కేసును విచారించిన అప్పటి రూరల్ సీఐ మురళీకృష్ణ, కోర్టు లైజన్ రాఘవరావు, కోర్టు కానిస్టేబుల్ హరికృష్ణను అభినందించారు. సింగరాయకొండ పీఎస్ పరిధిలో యువతిని పెళ్ళిచేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కేసులో నిందితునికి పది సంవత్సరాల జైలు శిక్ష , రూ. 3వేలు జరిమానా విధించడంలో క్రియాశీలకంగా పనిచేసిన మార్కాపురం సీఐ భీమానాయక్, కోర్టు లైజన్ ఏఎస్సై లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ బాలమురళి, టంగుటూరు పీఎస్‌లో నమోదైన దొంగ నోట్లచలామణి కేసులో నిందితులకు 5 సంవత్సరాల జైలుశిక్ష విధించారు. దీనికి కృషి చేసిన అప్పటి సింగరాయకొండ సీఐ భీమానాయక్, దేవప్రభాకర్, కోర్టు లైజన్ టి.శ్రీనివాసరావును అభినందించారు.

పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలి

● గుంటూరు రేంజి ఐజీ జి.పాల్‌రాజు


మాట్లాడుతున్న గుంటూరు రేంజ్ ఐజీ పాల్ రాజు, ఎస్పీ మలికాగర్గ్, హాజరైన పోలీసులు


సమావేశానికి హాజరైన పోలీస్ అధికారులు

ఒంగోలు: పెండింగ్ కేసుల సంఖ్యను గణనీయంగా తగ్గించాలని పోలీసు అధికారులను గుంటూరు రేంజి ఐజీ జి.పాల్‌రాజు ఆదేశించారు. మంగళవారం తొలిసారిగా ఐజీ హోదాలో జిల్లా పోలీసు కార్యాలయానికి ఆయన చేరుకున్నారు. కార్యాలయాన్ని పరిశీలించడంతోపాటు పోలీసు కలాంమణమండపంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు హేతుబద్ధతను పాటించాలన్నారు. ఫిర్యాదిదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ న్యాయం చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళలకు సంబంధించిన నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఆస్తి కేసులు, అదృశ్యం కేసులు మొదలైనవాటిని అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. జైలు నుంచి విడుదలైన పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో రాత్రిపూట గస్తీ పకడ్బందీగా నిర్వహించేలా సిబ్బందికి బ్రీఫింగ్ ఇవ్వాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని, ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచి నేరాలు కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించాలని, ఈవ్‌టీజింగ్ అరికట్టాలని, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుకు రిసెప్షన్‌లో రశీదు ఇవ్వాలని కోరారు. నిరక్షరాస్యులకు ఫిర్యాదురాయడంలో సహకరించాలని, ఫిర్యాదులపై వెంటనే కేసు నమోదు చేసి కోర్టులో నిందితులకు జైలు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడంలో, శిక్షల శాతం పెరిగేలా చేయడంలో కృషిచేసిన అధికారులను అభినందించారు. నేర సమీక్షకు సంబంధించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి విషయంలోనూ అప్రమత్తంగా ఉంటూ పోలీసుశాఖ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేసే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఈనెల 13న జరిగే లోక్ అదాలత్ ద్వారా వీలైనన్ని కేసులు పరిష్కారమయ్యేలా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఎస్పీ మలికాగర్గ్ మాట్లాడుతూ జిల్లా భౌగోళిక పరిస్థితులు, పోలీసు స్టేషన్ల వివరాలు, సిబ్బంది వివరాలు, శాంతిభద్రతలు, అందుకు జిల్లా పోలీసుయంత్రాంగం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గంజాయి వంటి కేసులలో పీడీ చట్టం కూడా అమలుచేస్తున్నామని, సంకల్పం అనే కార్యక్రమం ద్వారా కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ట్రైనీ ఐపీఎస్ అంకిత సురానా, అదనపు ఎస్పీ అడ్మిన్ కె.నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ క్రైమ్స్ యస్‌వీ శ్రీధరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ అశోక్‌బాబు, ఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, డీఎస్పీలు యు.నాగరాజు, నారాయణ స్వామి రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ వేణుగోపాల్, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

లైంగికదాడి ఘటనపై కేసు నమోదు

చీరాల: ఓ వివాహితపై లైంగికదాడి చేసిన ఘటనపై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న వివాహితపై అదే ప్రాంతానికి చెందిన కోటేశ్వరరావు అనే వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బాధితురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ సోమశేఖర్ తెలిపారు.

KANIGIRI MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.884/2022/GF/E1, Dt.02.05.2023
Nit No. 17/2023-24 (Short Tender 1st Call) - 1 Work
Nit No. 18/2023-24 to 19/2023-24 - 2 Works :: Total 3 Works
General Fund 2023-24 / Upcoming
Government Grant Rs.120.00 Lakhs

Further Details can be seen at 'e' procurement Market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality, Kanigiri, Andhra Pradesh.

Ph: 94404 18982

Sd/- xxxxxxxxxxxxx
Commissioner
Kanigiri Municipality

BERFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL
Ground & 1st Floors, 31-31-21, Narayan Bhavan,
Saibaba Street, Dabagarden :: Visakhapatnam - 530020

O.A. No. 403/2023

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (procedure) Rules

Between :
Union Bank of India eAndhra Bank, Sri Bapuji Market Complex Branch, Near Venkateswara Temple, Ongole, Prakasam District, AP 523001 ..... Aplicant Bank
And
Mrs. Ravuri Prasanna Lakshmi, PAN No. COCPR7664P, D/o Sri Ravuri Thirumala Rao, Door No. 5 1 7 9B, Near Gosha Hospital, 7th Lane, Opp. F Seva, Rajapanagal Road, Ongole, Prakasam District, AP-523001 & others ..... Defendants

NOTICE TO Defendant No.1 :
Mrs. Ravuri Prasanna Lakshmi, D/o Sri Ravuri Thirumala Rao, Door No. 5 1 7 9B Near Gosha Hospital, 7th Lane, Opp. F Seva, Rajapanagal Road, Ongole, Prakasam District, AP-523001.
Also @ Mrs **Ravuri Prasanna Lakshmi,** D/o Sri Ravuri Thirumala Rao, Flat No. 1 6, First Floor, No. 83/3, Old D No. 6 4, Sindhu Residency Apartments, Kunchanapalli Village / Panchayat, Tadepalli Mandal, Mangalagiri, Guntur District AP-522501.

Defendant No.2 :
Mr Ravuri Lakshman Kumar, D/o Sri Ravuri Thirumala Rao, Door No. 5-1-7-9B, Near Gosha Hospital, 7th Lane, Opp. F Seva, Rajapanagal Road, Ongole, Prakasam District, AP-523001.
Also @ **Mr Ravuri Lakshman Kumar,** D/o Sri Ravuri Thirumala Rao, Flat No. 1 6, First Floor, No. 83/3, Old D No. 6 4, Sindhu Residency Apartments, Kunchanapalli Village / Panchayat, Tadepalli Mandal, Mangalagiri, Guntur District AP-522501.

SUMMONS FOR PUBLICATION IN NEWSPAPER

Whereas, OA No.403/2023 was listed before the Honourable Presiding Officer/Registrar on 19-05-2023. Whereas this Honorable Tribunal is pleased to issue summons / notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs. 34,28,588.43 ps (application along with copies of documents etc annexed) In accordance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under:
i) To show-cause within 30 days on the service of summons as to why relief prayed for should not be granted.
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properies disclosed under serial no 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under serial no 3 A of the original application without the prior approval of the Tribunal:
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar 19th May, 2023 at 10.30 am failing the application shall be heard and decided in your absence
Given under by hand and seal of this Tribunal on this the 21st day of April, 2023.

Signature of the Officer Authorized to issue the summons

భవిష్యత్‌కు ఉపయోగపడేలా పీజీ విద్య

● ఏకేయూ డీన్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి


డీన్ వెంకటేశ్వరరెడ్డిని సత్కరిస్తున్న గోరంట్ల రవికుమార్ తదితరులు

ఒంగోలు: డిగ్రీ అనంతరం విద్యార్థుల భవిష్యత్ జీవితానికి ఉపయోగపడేలా ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం పీజీ కోర్సులను ఏర్పాటు చేస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం డీన్ డాక్టర్ డి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీహర్షిణి డిగ్రీ కాలజీ బీఎస్‌సీ గ్రూపు విద్యార్థుల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీ విద్యను అభ్యసించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమలోని నైపుణ్యానికి పదును పెట్టుకోగలుగుతారన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను ఏకేయూ సిద్ధం చేస్తోందన్నారు. ఆరో సెమిస్టర్ చదువుతున్న ప్రతి విద్యార్థి కూడా వారి భవిష్యత్ కోసం ఏపీ పీజీ సెట్ రాసేందుకు ఈనెల 11వ తేదీలోగా దరఖాస్తు చేయాలన్నారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ యం.జ్ఞానేశ్వరరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ తరువాత ఉండే కోర్సులు, వాటి వివరాలు గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి డిగ్రీతో విద్యను ఆపేయకుండా పీజీ కోర్సులలో చేరి వాటి తరువాత పరిశోధనలకు ఉపయోగపడే విధంగా భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. శ్రీహర్షిణి విద్యా సంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా తమ విద్యా సంస్థను ఆదరిస్తున్న తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులకు డిగ్రీతోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా విద్యార్థులకు కల్పిస్తున్నామన్నారు. డిగ్రీ మూడు, అయిదు సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో యూనివర్శిటీ ర్యాంకులను సాధించిన విద్యార్థులకు మెమెంటోలు బహూకరించారు. అనంతరం అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిగ్రీ కాలేజీ సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, కాలేజీ ప్రిన్సిపాల్ డి.ఆంజనేయులు, పి.శ్రీనివాసులురెడ్డి, శివరాం పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన స.హ చట్టం కమిషనర్


కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న శామ్యూల్ జొనాథన్

ఒంగోలు అర్బన్: సమాచార హక్కు చట్టం కమిషనర్ శామ్యూల్ జొనాథన్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టానికి సంబంధించి జిల్లా అంశాలపై చర్చించారు.

గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధం


దగ్ధమవుతున్న పూరిల్లు

అద్దంకి: గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటన సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామంలో మంగళవారం జరిగింది. అందిన సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన హైస్కూలు సమీపంలోని గాలెయ్య పూరిల్లు ఉంది. కుటుంబ సభ్యులు పనుల కోసం పొలం వెళ్లారు. ఈ క్రమంలో ఇంటి నుంచి మంటలు ఎగసిపడటంతో చుట్టుపక్కల వారు గాలెయ్యకు సమాచారం అందించారు. అయితే మంటలు ఇంటికి అంటుకోవడానికి గ్యాస్ సిలిండర్ పేలడం వల్ల అని గుర్తించారు. లోపల సిలిండర్ ఉండటంతో ఎవరూ దగ్గరలోకి వెళ్లి ఆర్పే ప్రయత్నం చేయలేక పోయారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. అప్పటికే ఇంట్లోని నాలుగు బస్తాల బియ్యం, రూ.25 వేల నగదు, పొలం దస్తావేజులు, బట్టలు, కాలిపోయాయి.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం వైశాఖ మాసం చిత్త నక్షత్రం త్రయోదశి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంటల వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.


అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు